

జీవించేందుకే మనిషి తినాలి
సమాజ సంక్షేమానికి జీవించాలి
- డాక్టర్ బిఆర్ అంబేద్కర్

REGD NO : APTEL 16144

# జన స్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com


**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రిక నందు తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి. మా మెయిల్ ఐడీ :
janaswaramnews@gmail.com
మొబైల్ నెంబర్ : 7013030690

సంపుటి : 4 | సంచిక : 89 | ఎడిటర్ : నరేష్ సాకే | తేది : 10-10-2024 | పేజీలు : 5

## దేశాన్ని కులాల వారీగా కాంగ్రెస్ విభజిస్తోంది..

**ప్రధాని మోదీ ఘాటు వ్యాఖ్యలు..**




**నాగ్‌పూర్, అక్టోబర్ 9 (జనస్వరం) :** మహారాష్ట్ర ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ పార్టీపై ప్రధాని నరేంద్ర మోదీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. భారతదేశాన్ని కాంగ్రెస్ పార్టీ కుల, మత ప్రాతిపదికన విభజించేందుకు ప్రయత్నిస్తోందని మోదీ ఆరోపించారు. హిందువుల మధ్య చిచ్చుపెట్టి తగాదాలు సృష్టించేందుకు వచ్చిన ప్రతి అవకాశాన్నీ వాడుకుంటోందని ఆయన మండిపడ్డారు. మహారాష్ట్ర నాగ్‌పూర్‌లో బుధవారం 10మెడికల్ కళాశాలల ప్రారంభోత్సవం సహా పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేశారు. 'సర్వజన్ హితయే, సర్వజన్ సుఖయే' అనే సనాతన భావాన్ని విచ్ఛినం చేసేందుకు కాంగ్రెస్ నేతలు ప్రయత్నిస్తున్నారని ప్రధాని మోదీ ఆగ్రహించారు. ఆ పార్టీ పూర్తిగా మతతత్వ, కులతత్వ ప్రాతిపదికన ఎన్నికల్లో పోరాడుతోందని ధ్వజమెత్తారు. హిందూ సమాజాన్ని విభజించి తమ గెలుపు ఫార్ములాగా మార్చుకోవడమే కాంగ్రెస్ రాజకీయ ఎజెండా అని అన్నారు. సర్వజన్ హితయే – సర్వజన్ సుఖాయే అనే భారతీయ సంప్రదాయాన్ని ఆ పార్టీ నేతలు అణచివేసేందుకు కుట్రలు చేస్తున్నారని ఆయన చెప్పారు.

**రూ.7,600కోట్లతో అభివృద్ధి పనులు..**

ఈ సందర్భంగా మహారాష్ట్రలో 10వైద్య కళాశాలల ప్రారంభోత్సవం సహా రూ.7,600కోట్ల విలువైన పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. ముందుగా ఆయన 10 వైద్య కళాశాలలను ప్రారంభించారు. ముంబై, నాసిక్, జల్నా, అమరావతి, గడ్చిరోలి, బుల్దానా, వాషిం, భండారా, హింగోలి, అంబర్‌నాథ్(థానే)లలో వైద్య కళాశాలలను మోదీ ఏక కాలంలో ప్రారంభించారు. నాగ్‌పూర్‌లోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టును అప్‌గ్రేడ్ చేసేందుకు రూ.7వేల కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే పనులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. దీని ద్వారా విమానాశ్రయం అప్‌గ్రేడ్, విమానయానం, పర్యాటకం, లాజిస్టిక్స్, హెల్త్‌కేర్‌తో సహా బహుళ రంగాల్లో నాగ్‌పూర్, విదర్భ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. అదే విధంగా షిర్డీ విమానాశ్రయంలో రూ. 645కోట్లతో ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ నూతన భవనానికీ నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారు. షిర్డీకి వచ్చే పర్యాటకులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలు కల్పించడంలో ఈ ప్రాజెక్టు దోహద పడుతుందని అభిప్రాయపడ్డారు.

**ఊపందుకున్న ప్రచారం..**

ఇదిలా ఉండగా మహారాష్ట్ర ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉండడంతో అన్నీ పార్టీలు దూకుడు పెంచాయి. అయితే ఈ కార్యక్రమంలో భాగంగా కొన్నేళ్లుగా మహాయుతి ప్రభుత్వ హయాంలో రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న కృషిని ప్రధాని మోదీ ప్రస్తావించారు. మహారాష్ట్రలో మెట్రో విస్తరణ, విమానాశ్రయాలను అప్‌గ్రేడ్ చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో మౌలిక సదుపాయా లు, సౌరశక్తి, టెక్స్‌టైల్స్‌కు సంబంధించి పలు పథకాలు ప్రారం భిస్తున్నామని అన్నారు. అతిపెద్ద కంటైనర్ పోర్ట్ వధావన్ పోర్టుకు పునాది వేశామని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేశామని, కేంద్ర ప్రభుత్వం మరాఠీ భాషకు శాస్త్రీయ భాష హోదా కల్పించిందని ప్రధాని మోదీ గుర్తు చేశారు.




## సతీసమేతంగా దుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు





**విజయవాడ, అక్టోబర్ 9 (జనస్వరం) :** దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గమ్మకు రాష్ట్ర ప్రభుత్వం తరపున సీఎం చంద్రబాబు నాయుడు దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. బుధవా రం ఇంద్రకీలాద్రికి చేరుకున్న సీఎం.. ముందుగా ఘాట్ రోడ్డులో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. ఇటీవల వర్షాలకు ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్డు పరిసరాల్లో దెబ్బతిన్న ప్రాంతాలు, పునరుద్ధరణ తర్వాత ఫోటోలతో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ ఫోటో ఎగ్జిబిషన్‌ను ముఖ్యమంత్రి తిలకించారు. అమ్మవారి దర్శనానంతరం సీఎం మీడియాతో మాట్లాడుతూ.. అమ్మవారి జన్మనక్షత్రం అయిన ఈ రోజు అమ్మవారిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. దసరా ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి పట్టువస్త్రాలు పెట్టడం ఆనవాయితీ అని చెప్పుకొచ్చారు. తిరుపతి తరువాత రెండో అతిపెద్ద దేవాలయం దుర్గగుడి అని తెలిపారు. దేవాలయాల్లో పవిత్రతను కాపాడుకోవడం అందరి బాధ్యత అని అన్నారు.

## కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న డిప్యూటీ సీఎం..

**విజయవాడ, అక్టోబర్ 9 (జనస్వరం) :** ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. నవరాత్రుల్లో భాగంగా ఏడవరోజు బుధవారం అమ్మవారు సరస్వతీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. అమ్మవారి జన్మ నక్షత్రం మూలా నక్షత్రం కావడంతో ఇంద్రకీలాద్రికి భక్తులు పోటెత్తారు. దీంలో అధికారులు అన్ని టిక్కెట్లు రద్దు చేసి, అన్ని క్యూలైన్లలో ఉచితంగా భక్తులకు దర్శనం కల్పిస్తున్నారు. అర్ధరాత్రి నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారు. కాగా జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన పవన్‌కు అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. కూతురు ఆధ్యతో ఆయన దర్శనానికి వచ్చారు. అలాగే అమ్మవారిని దర్శించుకునేందుకు హోం మంత్రి వంగలపూడి అనిత వచ్చారు. కాగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను చూడగానే భక్తులలో ఒక్కసారిగా ఉత్సాహం వచ్చింది. జై జనసేన జై పవన్ కళ్యాణ్ అంటూ నినాదాలు చేశారు.


**నిపుణులు, అనుభవజ్ఞుల సలహాలు రాష్ట్రాభివృద్ధికి అవసరం : పవన్ కళ్యాణ్**





కాలుష్య నివారణకు ప్రణాళికలు అవసరమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించే అంశంపై విజయవాడలో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. ఏ పనైనా క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ ముఖ్యమన్నారు. పర్యావరణం బాగుండాలని కోరుకునే వాళ్లలో తానూ ఒకరినని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా నిలబడాల్సిన అవసరం ఉందని చెప్పారు. పర్యావరణ పరిరక్షణకు అందరి సలహాలు, సూచనలు అవసరమని పేర్కొన్నారు. సరైన నిర్ణయంతోనే మంచి ఫలితాలు వస్తాయని చెప్పారు. "నిపుణులు, అనుభవజ్ఞుల సలహాలు రాష్ట్రాభివృద్ధికి అవసరం. మేం చెప్పడానికి కాదు.. వినేందుకే సిద్ధంగా ఉన్నాం. ఒక్కోసారి భవిష్యత్తు ఎలా ఉంటుందా అని భయమేస్తోంది. కాలుష్యం పెరుగుతోంది" అని పవన్ కళ్యాణ్ తెలిపారు.

## జీవితం - వి"చిత్రం"




twitter : @telugu toonz

## ఈ రోజు పంచాంగం వేళలు

తేదీ : 10 అక్టోబర్ 2024,
తిథి : శుద్ధ సప్తమి (మ.12:34వ.కు)
నక్షత్రం : మూల (తె.05:16వ,కు), పూ/షాడ (11తా తె.05:43 వ.కు) బ్రహ్మ ముహూర్తం : తె.04:16ల తె.05:04,
రాహుకాలం : మ.01:12ల నుండి మ.02:40,
యమగండం : ఉ.05:52ల నుండి ఉ.07:20,
వర్జ్యకాలం : తె.03:37, తె.05:27, మ.03:09ల సా.04:58

## ఈ రోజు నమాజ్ వేళలు

తేదీ : 10 అక్టోబర్ 2024
ఫజర్ : తెల్లవారుజామున గం. 04:57
సూర్యోదయం : ఉదయం గం. 06:08
జొహర్ : మధ్యాహ్నం గం. 12:04
అసర్ : సాయంత్రం గం. 03:25
మఘ్రిబ్ : సాయంత్రం గం. 05:58
ఇష : రాత్రి గం. 07:10




జన స్వరం
**విలేకరులు కావలెను**
"జనస్వరం" ఈ-దినపత్రిక (వెబ్ పత్రిక) నందు పని చేయుటకు
రెండు తెలుగు రాష్ట్రాల్లో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి విలేకరులు కావలెను..
అసక్తి ఉన్న వారు సంప్రదించండి..
సాయి కళ్యాణ్
ఫోన్ నెం : 7013030690
మేనేజింగ్ డైరెక్టర్, జనస్వరం మీడియా

# నేడు అంతర్జాతీయ మానసిక ఆరోగ్య దినోత్సవం...

## ఎడిటోరియల్

### అసలు మెంటల్ స్థితి ఎలా ఉంటుందో తెలుసా...?

మనిషి పుట్టాక ఎలాంటి వైకల్యం లేకుండా ఉంటే అతడి జీవితం హ్యాపీగా సాగుతుంది. ఐతే చిన్న వైకల్యం ఉన్నా అది జీవితాంతం అతడిని పీడిస్తుంది. ఐతే కొందరు పుట్టుకతో ఆరోగ్యకరంగా బాగానే ఉన్నప్పటికీ హఠాత్తుగా మానసిక రోగులుగా మారిపోతుంటారు. ఇలా ఎందుకు జరిగిందన్నది అర్థం కాదు. కానీ జాగ్రత్తగా పరిశీలన చేస్తే వారికి ఆ పరిస్థితి ఎందుకు వచ్చిందో అర్థమవుతుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపిన వివరాల ప్రకారం ఈ దిగువ ఐదు అంశాలను అధిగమిస్తే మానసిక వైకల్య సమస్యను అధిగమించవచ్చు.

- పబ్లిక్ వైద్య కేంద్రాల్లో మానసిక వైకల్యానికి సంబంధించి నిధులు లేకపోవడం.
- మానసిక వైకల్య సమస్యలపై నిశితమైన పరిశీలన లేకపోవడం.
- ప్రాథమిక దశలోనే సమస్యను గమనించి తగిన వైద్య చికిత్స అందించకపోవడం.
- మానసిక వైకల్య బాధితులకు చికిత్స చేసేందుకు తగు వైద్యులు లేకపోవడం.
- ప్రభుత్వరంగ వైద్యశాలల్లో సైతం ఈ సమస్యను నయం చేసేందుకు సరైన వైద్యులు లేకపోవడం.

ఇకపోతే అసలు ఈ మానసిక వైకల్యం ఎవరికి వస్తుంది.. ఏ దశలో ప్రారంభమవుతుందనే దానిపై చూస్తే.. మానసిక వైకల్యం వచ్చిన వారిలో సగానికి పైగా 14 ఏళ్ల లోపు వయసు నుంచి ఈ సమస్య ప్రారంభమవుతుంది. మొత్తం 20 శాతం మంది బాలబాలికల్లో ఈ అవలక్షణం ఉన్నట్లు తేలింది. భయంకర సంఘటనలు, సామాజిక పరిస్థితుల కారణంగా మానసిక వైకల్యం చెందడం సర్వసాధారణమైన కారణంగా చెపుతారు. మానసిక సమస్యతో బాధపడేవారిని గుండె సంబంధిత సమస్యలు, మధుమేహం, గ్యాస్ట్రిక్ సమస్యలు కూడా వెంటాడుతాయి. మానసికంగా బలహీనంగా ఉన్నవారు పూర్తిగా ఆ సమస్యలో కూరుకుపోవడానికి కారణం సదరు వ్యక్తి కుటుంబ సభ్యులు కూడా కారణమవుతున్నారు.

సమాజంలో ఈ క్రింది లక్షణాలతో కనిపించేవారు మానసిక అనారోగ్యంతో




బాధపడుతున్నట్లే అనుకోవాలి.

**సంఘానికి వ్యతిరేకంగా ప్రవర్తించడం :** కొంతమంది వ్యక్తులు ప్రత్యేకించి కొన్నిసార్లు విపరీతమైన కోపాన్ని ప్రదర్శిస్తిస్తూ అరుస్తూ పిచ్చిగా ప్రవర్తిస్తుంటారు. వీరి ప్రవర్తన ఇతరులకు హాని కలిగించేదిగా ఉంటుంది.

**అమ్నోసియా :** ఇది కూడా సర్వసాధారణంగా కనబడేదే. వీరిలో కనిపించే లక్షణం మర్చిపోవడం. బ్రెయిన్ డ్యామేజ్ కారణంగా చెప్పినవి, జరిగినవి మర్చిపోతుంటారు. ఇలాంటివారి విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి.

**ఆస్పర్జెర్స్ సిండ్రోమ్ :** వీరిని కూపస్తమంథూకాలని చెప్పవచ్చు. సమాజంలో ఎవ్వరితోనూ వీరికి సంబంధాలు ఉండవు. ఒంటరిగా ఉండేందుకు ఇష్టపడుతుంటారు. ఎవరితోనూ మాట్లాడేందుకు ఇష్టపడరు. ప్రత్యేకమైన వ్యక్తులుగా అగుపిస్తుంటారు. ప్రస్తుత సమాజంలో ఇలాంటి వ్యక్తులను మనం అక్కడక్కడా చూస్తుంటాం.

**మహా ఒత్తిడి :** ఈ వత్తిడి అనేది చాలా పెద్దపదం. దీని కారణంగా చాలా మంది ప్రాణాలు తీసుకున్న సంఘటనలున్నాయి. ఈ ఒత్తిడి సమస్య కారణంగా వారిపై వారికి నమ్మకం సన్నగిల్లుతుంది. సంతోషకరమైన పండుగలు ఇతరత్రా ఏవి వచ్చినా వాటిని జరుపుకునేందుకు ఆసక్తి చూపరు. ప్రతి దాన్ని విమర్శిస్తూ తిట్టుకుంటూ ఉంటారు. నలుగురితో కలిసి తిరగడం వీరికి అస్సలు ఇష్టం ఉండదు. ఇలాంటి వారి మానసిక స్థితిని మామూలు స్థితికి తీసుకురాకపోతే ఆత్మహత్యలకు పాల్పడేందుకు అవకాశం ఉంటుంది.

**ఓసీడీ :** ఒబెసివ్ కంపల్సివ్ డిజార్డర్ (ఓసీడీ) అంటే వీరు ఒకరకంగా మతిమరుపు టైపే. పెట్టినచోట వస్తువు ఉందో లేదో అని పదేపదే చెక్ చేసుకుంటూ ఉంటారు. అలాగే ప్రతి చిన్నదానికి చేతులు కడుక్కోవడం, ఇంట్లో ఉన్న వస్తువులను లెక్కబెట్టడం, అకస్మాత్తుగా స్నానం చేయడం, తలుపులు వేసి ఉన్నాయో లేదో అని పలుమార్లు చెక్ చేసుకోవడం వంటివి చేస్తుంటారు. అలాగే వదిలేస్తే ఇవి కూడా ఆ వ్యక్తిలో ఆత్మహత్యల వైపు తీసుకెళతాయి.

కాబట్టి మానసిక వైకల్యం ఉన్నవారి విషయంలో కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవల్సిన అవసరం ఉంటుంది.



జమ్ము సాయి కల్యాణ్,
పొలిటికల్ అనలిస్టు,
మేనేజింగ్ డైరెక్టర్,
జనస్వరం మీడియా.

---

పాలకొల్లు కాస్మో కల్చరల్ స్పోర్ట్సు కాంప్లెక్సులో

## ఘనంగా ముగిసి రాష్ట్రస్థాయి టెన్నీస్ పోటీలు







**పాలకొల్లు, అక్టోబర్ 9 (జనస్వరం) :** పాలకొల్లు కాస్మో కల్చరల్ స్పోర్ట్సు కాంప్లెక్సు, ఎంసివివిఎస్ఎం టౌను హాలు సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన రుద్రరాజు పద్మరాజు మెమోరియల్ రాష్ట్రస్థాయి టెన్నీస్ పోటీలు బుధవారం సాయంత్రం ఘనంగా ముగిసాయి. కాస్మో అధ్యక్ష, కార్యదర్శులు గొట్టుముక్కల గాంధీభగవాన్ రాజు, వివి సోమరాజు, కోశాధికారి రుద్రరాజు రమేష్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవసభకు కాస్మో ఉపాధ్యక్షులు రుద్రరాజు సత్యనారాయణరాజు అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిధిగా నర్సాపురం ఆర్డీవో దాసి రాజు, విశిష్ట అతిదిగా పాలకొల్లు పట్టణ సర్కిల్ ఇనస్పెక్టరు కోలా రజనీకుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాజు మాట్లాడుతూ ప్రతీ విద్యార్ధి క్రమశిక్షణకలిగిన విద్యతోపాటు క్రీడలపట్ల ఆసక్తి కలిగియుండాలని, ప్రతీపాఠశాలలో ఆటస్థలాలుండాలని, క్రీడలను నేర్చుకునే విధంగా విద్యార్ధులను ప్రోత్సహించాలన్నారు. చదువులవల్ల కలిగిన మానసిక ఆందోళన, ఒత్తిడులను క్రీడలవల్ల ఆదిగమించగలరని, ఇటువంటి పోటీలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి కలుగుతుందన్నారు. పట్టణ సిఐ రజనీకుమార్ మాట్లాడుతూ విద్యార్థిదశనుండి క్రీడలపట్ల ఆసక్తి ఉన్నవారు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని, క్రీడల్లో బాగా రాణించినవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు, జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా స్థానిక టౌనుహాలునందు నిర్వహించిన బాలికల పోటీ విజేతలకు అధ్యక్ష, కార్యదర్శులు పోలిశెట్టి రాధాకృష్ణ, ముచ్చర్ల ఆదినారాయణ, కోశాధికారి యాదంరెడ్డి శ్రీనివాసరావు తదితరుల నేతృత్వంలో నాలుగు విభాగాల్లో అండర్-8 మిక్సు కేటగిరీ, అండర్ 10. అండర్- 12, అండర్-14 బాలబాలికలకు బహుమతి ప్రదానోత్సవంలో జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రుద్రరాజు పద్మరాజు సహచర క్రీడాకారులు తటవర్తి పద్మాలు, పి.గొల్ల కృష్ణరాజు, కాస్మో టోర్నమెంటు కమిటీ చైర్మెన్ గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు (బూర్రాజు), ప్రోగ్రాం కమిటీ చైర్మెన్ కె.వి కృష్ణవర్మ, క్షత్రియసంక్షేమ పరిషత్ ఉపాధ్యక్షులు చేకూరి సూరిబాబు. టోర్నమెంటు ఆర్గనైజరు వీరవల్లి మోహనకల్యాణకుమార్. టెన్నీస్ కమిటీ వైస్చర్మన్ పొత్తూరి వర్మ, కలిదిండి గణపతిరాజు, శ్రీనివాసరాజు, మెహర్ ప్రసాదవర్మ. సుబ్రహ్మణ్యరవి రాజు, ఆర్విఎస్ఎన్ రాజు. జి. ఎస్ఎన్ మూర్తి, పనమట మావుళ్లు, పోటీదారులు. తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బసవ దుర్గారావు ప్రథమ వర్ధంతి సందర్భంగా అన్నదానం



**విజయవాడ, అక్టోబర్ 9 (జనస్వరం) :** జనసేన పార్టీలో అందరితో మమేకమై అందరి మన్నంలో పొందినటువంటి వ్యక్తి బసవ దుర్గారావు అని జనసేన పార్టీ 47వ డివిజన్ అధ్యక్షులు వేంపల్లి గౌరీ శంకర్ అన్నారు. బుధవారం చిట్టి నగర్ చిట్టి పార్క్ ఎదురుగా జనసేన పార్టీ కార్యాలయం వద్ద దుర్గారావు ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీలో పార్టీ పిలుపు మేరకు ఏ కార్యక్రమం అయినా తనవంతుగా భుజాన్ని వేసుకొని పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పనిచేసినటువంటి వ్యక్తి బసవ దుర్గా రావు అని అన్నారు. అతను చనిపోయి సంవత్సర కాలమైన అతని స్ఫూర్తితో వారి కుమారుడు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో అభినందనీయమని సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కోన హేమ సుందర్, బెవర సూరిబాబు, బసవ నాగేశ్వరరావు, రమణ, కలీం, రమేష్, ఉమా, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

---

# ఉద్యమానికే ఉద్యమం నేర్పిన విప్లవవీరుడు చేగువేరా



గెరిల్లా యుద్ధానికి ఆద్యుడైన వాడు. మిలిటరీ యుద్ధ వ్యూహ నిపుణుడు, సైన్యాధిపతి, మిక్కిలి డాక్టరు, గొప్ప రచయిత కూడా. నిద్రపోతున్న జాతిని జాగృతం చేసి జన చైతన్యం తెచ్చినవాడు. ప్రపంచ విప్లవపటంపై చెక్కుచెదరని ఎర్రసంతకం ఉద్యమానికే ఉద్యమం నేర్పిన నిలువెత్తు రూపం. తన శ్వాసలో.. ధ్యాసలో.. బానిస సంకెళ్లను తెంచాలన్న ఆకాంక్షలే అధికం. ఎక్కడ సామాజిక విప్లవం పురుడు పోసుకోవాలన్నా ఆయన మాట తలవకుండా ఉండలేదు ప్రపంచం. అర్జెంటీనా క్యూబా గుండెల కొండల నడుమ ఉదయించిన విప్లవ సూర్యుడు. డాక్టర్ చదువు చదివి, క్యూబా విముక్తి పోరాటంలో ఫిడెల్ కాస్ట్రోతో పనిచేసి, మంత్రి బాధ్యతలు చేపట్టి, ఐక్యరాజ్యసమితిలో ప్రసంగించిన చేగువేరా.. తను నమ్మిన సిద్ధాంతానికి, విప్లవ ఉద్యమాలకు ప్రాణం పోసిన వీరాధివీరుడు. పదవులు తృణప్రాయంగా వదిలి బొలివియా విముక్తి పోరాటం చేస్తూ అమెరికా చేతిలో హత్యకు గురైన చేగువేరా చావు అతినికెదురుపడ్డా.. అతను చావుకు ఎదురు పడ్డా ఆ చావే భయంతో చచ్చిపోతుంది. భయమెరుగని ఆయన పోరాటానికి ప్రపంచమే సలాం చేసింది. ప్రపంచ విప్లవ సాహసిగా అతని పేరు చెక్కుచెదరనిది. అతనే చేగువేరా. ఈ పేరు చాలామందికి ఒక విప్లవకారుడిగానే తెలుసు.కానీ ఆయన గొప్ప రచయిత కూడా ఆయన పుట్టింది అర్జెంటీనాలోనైనా క్యుబా విముక్తికోసం పోరాడిన వాడు. సామాన్యుడి బాధలు తీరాలంటే విప్లవం ఒక్కటే మార్గమని నమ్మినవాడు అందుకే తనను తాను ప్రపంచ విప్లవకారుడిగా మలుచుకున్నాడు. ఒక్క ప్రాంతానికి, ఒక్క వర్గానికీ పరిమితం కాకుండా ప్రపంచ విముక్తి కోసం ఉద్యమించినవాడు.

చేగువేరా ని యువత ఎందుకు అంతలా ఫాలో అవుతారో తెలుసా ..?? తలపై ఒక టోపీ, ఆ టోపిపై ఒక నక్షత్రం... పొడవుగా ఉండే జుట్టు, అన్నింటికీ మించి ఒక అద్భుతమైన తేజస్సు తో వెలిగిపోయే మొఖం ఎటువంటి భయం లేకుండా సూటిగా చూసే కళ్ళు. ఏదో ఒక సమయంలో మనం ఇటువంటి ఒక రూపాన్ని చూసి ఉంటాం. టి షర్ట్‌లు, బైక్‌లు, పోస్టర్స్‌లపై ఎక్కడ చూసినా ఇతని రూపమే కనిపిస్తుంది. సినిమా హీరోల కన్నా, క్రీడాకారుల కన్నా , ఇతనికి ఎక్కువ మంది అభిమానులు ఉన్నారు. ఎక్కువగా యువత ఇతనిని అభిమానిస్తున్నారంటే అంతలా ఆయన ఏం చేశాడు ఇప్పుడు మనం తెలుసుకుందాం. ఈయనని ఏదో ఒక మారుమూల ప్రాంతమో లేక ఒక సిటీ లో ఉండే యువత మాత్రమే ఫాలో అవ్వరు, యావత్ ప్రపంచం లో ఉండే యువత మొత్తం ఆయన్ని ఫాలో అవుతారు. ఈయన ఫోటో చూసిన ప్రతి ఒక్కరికి తెలియకుండానే కొంచెం గర్వం, స్ఫూర్తి వస్తుంది. ఈయన మరెవరో కాదు మన చేగువేరా. ఇంతమంది ఇంతలా ఆరాధిస్తున్నారంటే ఈయన ఏదో కచ్చితంగా సాధించి ఉండాలి ఒక ఉద్యమకారుడిగా, ఒక రచయితగా, ఒక డాక్టర్‌గా ఆయన జీవితం ఎలా సాగిందో, అలాగే అమెరికా ప్రభుత్వం, కొంతమంది నియంతలు కలిసి ఆయనను ఎలా మట్టు, పెట్టారో ప్రపంచ వ్యాప్తంగా యువత ఆయనని ఎందుకు ఫాలో అవుతారో ఇప్పుడు చూద్దాం.

చేగువేరా అసలు పేరు ఎర్నెస్టో రాఫెల్ గురువే డేరాల సరేనా ఈయన జూన్ 14 1928లో అర్జెంటీనాలో ఒక మధ్య తరగతి కుటుంబంలో జన్మించాడు. ఆయనకి చిన్నతనంలోనే ఆస్తమా ఉండటంవల్ల ఊపిరి తీసుకునేందుకు ఆయన కొంచెం ఇబ్బంది పడే వాడు. చేగువేరా మొదటగా ఇంజనీరింగ్ లో చేరి అది నచ్చక ఆ తర్వాత మెడిసిన్ లో జాయిన్ అయ్యాడు. ఆ తర్వాత లాటిన్ అమెరికా మొత్తం ఒకసారి పర్యటించాలని నిర్ణయించుకున్నాడు. 1952లో తన స్నేహితుడితో ఒక స్కూటర్‌పై లాటిన్ అమెరికా మొత్తం పర్యటించడానికి బయలుదేరి వెళ్లారు, ఇలా వారు ప్రయాణించిన కాలమే వారి జీవితంలో ఊహించని మలుపులు తెచ్చి పెట్టింది. లాటిన్ అమెరికాలోని గ్రామాలన్నీ కూడా కటిక పేదరికంలో ఉండేవి ఉత్తర అమెరికాలోని కొంతమంది బడా వ్యాపారులు ఈ లాటిన్ అమెరికాలోని గనులలో ఉండే అఖండ సంపదని దోచుకుని అక్కడ కొన్ని ఫ్యాక్టరీల నిర్మించి ఆ ఫ్యాక్టరీలలో, అక్కడి గ్రామాల్లో ఉండే పేద ప్రజలను కూలీలుగా నియమించి వారి కష్టాన్ని దోచుకునేవారు. అలా లాటిన్ అమెరికా పర్యటనలో ఉన్న చేగువేరా ఇక్కడ జరిగే ఈ దారుణాన్ని చూసి చలించిపోయాడు. ఎలాగైనా వారి జీవితాల్లో వెలుగులు నింపాలని నిశ్చయించుకున్నాడు. తొమ్మిది నెలల పాటు లాటిన్ అమెరికా మొత్తం పర్యటించి వెనక్కి వచ్చారు. 1953లో చేగువేరా తన మెడిసిన్ పూర్తి చేశాడు. ఆయన మొదటి నుండి విప్లవకారులు అనుకరిస్తూ వచ్చేవాడు అందుకేనేమో లాటిన్ అమెరికాలో దోచుకుంటున్న వారిని ఎదుర్కోవాలంటే తన మెడిసిన్ చదువు మాత్రమే పనికి రాదని విప్లవం ఒక్కటే దారి తెలుసుకున్నాడు. అతను చేయాలనుకున్న దాని గురించి వారి తల్లిదండ్రులకు చెప్పి లిబియాలో తన విప్లవం ప్రారంభించాలని అనుకున్నాడు కానీ అక్కడ నాయకత్వ లక్షణాలు లేకపోవడం వల్ల ఇంకో స్థావరానికి చేరుకున్నాడు. అక్కడ ఎంతో మంది విప్లవ నాయకులతో చేతులు కలిపి వారి దగ్గర ఎన్నో విషయాలు నేర్చుకున్నాడు. అక్కడే హెల్డా అనే అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. ఆ తర్వాత కొంతకాలానికి వారిద్దరు విడాకులు తీసుకుని విడిపోయారు. ఆ తర్వాత మరొక అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడు చేగువేరా. ఆ తరువాత క్యాస్ట్రో తో స్నేహం చేసి, క్యాస్ట్రోతో కలిసి చేగువేరా క్యూబా చేరుకున్న తర్వాత వీరికి ప్రభుత్వానికి మధ్య విపరీతమైన యుద్ధం జరిగాయి. ఈ యుద్ధంలో అమెరికా కలుగజేసుకొని వీరిద్దరికి వ్యతిరేకంగా ఆ ప్రభుత్వానికి సహాయం చేసేది ఆ విప్లవం జరుగుతున్న సమయంలోనే పేదలని మోసం చేస్తున్న వారిని వెతికి వెతికి చంపేవాడు. అందుకే దోపిడీదారులకు చేగువేరా వస్తున్నాడంటే గుండెల్లో వణుకు పుట్టేది ఆయనని ఎదురుగా వచ్చి ఎదుర్కొనే దమ్ము లేక పిరికి పందుల వలె చాటుగా వచ్చి ఆయనను పట్టుకొని జైల్లో బంధించారు. అయినా కూడా చేగువేరా కళ్ళలో కాసింత కూడా భయం అనేది కనిపించలేదు. దీనితో అక్కడ ఉండే సైనికులు చేగువేరా శరీరం లోకి 9 బుల్లెట్స్ దింపారు. దీనితో చేగువేరా అక్కడే కుప్పకూలిపోయాడు. ఆతరువాత ఆయన శవాన్ని కూడా ఎవరికీ తెలియకుండా పాతిపెట్టేశారు. చేగువేరా చెప్పే ఒకే ఒక మాట.. ఒకరికి కాలికింద బానిసలా నీచంగా బతికే బదులు.. లేచి నిలబడి ప్రాణం విడిచి పెట్టడం మేలు, ఇదే మాట చాలా మంది యువతలో స్ఫూర్తిని నింపింది.



గజ్జల శేషారెడ్డి
సీనియర్ పాత్రికేయులు
పులివెందుల

---

# పారిశుద్ధ్య సిబ్బందికి ఆర్థిక సాయం




**విజయవాడ, అక్టోబర్ 9 (జనస్వరం) :** ఇటీవల వరదలలో ఇబ్బంది పడుతున్న పారిశుద్ధ్య సిబ్బంది తమ కష్టాన్ని బీజేపీ ఎన్టీఆర్ జిల్లా ప్రెసిడెంట్ అడ్డూరి శ్రీరామ్ దృష్టికి తీసుకువచ్చారు. సహాయం కోసం కోరారు. తక్షణమే స్పందించిన శ్రీరాం, జిల్లా యువ నాయకులు కాకాని తరుణ్ కి తెలియచేయగా ఆయన తక్షణమే వారికి తగు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం హర్యానాలో బీజేపీ గెలుపుని పురస్కరించుకుని అందరికీ లడ్డూ మిఠాయి పంచిపెట్టారు. అంతకముందు సీఎంఆర్ఎఫ్ సహాయ నిధికి సైతం లక్షా నూట పదహారు రూపాయల విలువైన తరుణోపాయ సాయం అందచేసి దాతృత్వ గుణాన్ని చాటుకున్నారు కాకాని. అప్పట్లో స్వాంతంత్ర్య సమరయోధులు కాకాని వెంకటరత్నం సైతం ఎందరో జిల్లా, రాష్ట్ర వాసులకి ఆయన పరిధిలో వ్యవసాయ, పాడి పరిశ్రమ మంత్రిగా -గన్నవరం, విజయవాడ నుండి 3 సార్లు ఎమ్మెల్యే గా గెలిచి జై ఆంధ్ర ఉద్యమానికి నాయకత్వం వహించి వెంకయ్య నాయుడు లాంటి ఎందరో ఉద్దండులను తయారు చేసిన ఘనత కాకానిది. ఆయన రాజకీయ వారసత్వాన్ని నేటి తరాలకు తెలియచేస్తూ ఎన్టీఆర్ జిల్లా వినియోగదారుల హక్కుల రక్షణ కౌన్సిల్ మెంబెర్‌గా, వినియోగదారుల అవగాహన ఫౌండేషన్ స్థాపన ద్వారా వినియోగదారుల హక్కుల సంరక్షణ, ఖేలో ఇండియా సభ్యుడిగా క్రీడా అభివృద్ధి, తాను స్థాపించిన అమరావతి బోటింగ్ క్లబ్ ద్వారా అడ్వెంచర్ టూరిజం అభివృద్ధి, కాస్- కాకాని ఆశయ సాధన సమితి ద్వారా ఠాగూర్ గ్రంథాలయానికి కాకాని తరుణ్ కృషి అభినందనీయమని పలువురు కొనియాడారు. ప్రజాక్షేత్రంలో ఆయన సేవలోనే కాక నాయకత్వం కూడా వహించి నేటి యువతకి మార్గ నిర్దేశకం చెయ్యాల్సిన అవసరం, బాధ్యత నేటి సమాజంపై ఉంది.

# మొదటి గోధుమ రకాన్ని “NWS 2194 - బాద్షా” ప్రారంభం

**జనస్వరం, హైదరాబాద్ :** నూజివీడు సీడ్స్ లిమిటెడ్ కంపెనీ కొత్త రకం NWS -2194 బాద్షా గోధుమలను డిస్ట్రిబ్యూటర్స్, 5000 మందికి పైగా రైతులు పాల్గొన్న డిజిటల్ ప్లాటఫారం ద్వారా మండవ ప్రభాకర్ రావు, మేనేజింగ్ డైరెక్టర్, నూజివీడు సీడ్స్ లిమిటెడ్ ఆన్ లైన్ ద్వారా విడుదల చేయటం జరిగింది. తదుపరి నూజివీడు సీడ్స్ అధికారులు, మార్కెటింగ్ స్టాఫ్ కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతులను ఉద్దేశించి నూజివీడు సీడ్స్ లిమిటెడ్ కంపెనీ అధికారులు ఉత్పత్తి విశేషాలు వివరించారు. నూజివీడు సీడ్స్ లిమిటెడ్ భారతదేశంలో కొత్త రకం NWS-2194 బాద్షా గోధుమలను ప్రారంభించడం గర్వంగా ఉంది. ఈ రకం నూజివీడు యొక్క స్వంత విస్తృత పరిశోధన నుండి అభివృద్ధి చేయబడింది, ఇది భారతీయ వ్యవసాయంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. భారత



ప్రభుత్వం రూపొందించిన ప్రభుత్వ వ్యవస్థచే ఆమోదించబడిన ఏదైనా ప్రైవేట్ సంస్థ చేసిన మొదటి రకం ఇది. NWS-2194 బాద్షా హెక్టారుకు 75 క్వింటాళ్ల వరకు ఇచ్చే రకం, ఇది గోధుమ రస్ట్ గోధుమ బ్లాస్ట్ వంటి తీవ్రమైన వ్యాధులకు నిరోధకతను కలిగి ఉంటుంది ధాన్యాలు అద్భుతమైన చపాతీ నాణ్యతను అందిస్తాయి, ప్రతి గింజ నాణ్యతతో కూడి ఉండడంతో మార్కెట్‌లో రైతులకు అధిక ధర పలుకుతోంది. ఈ రకం గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ లలో సకాలంలో నీటిపారుదల పరిమిత నీటిపారుదల పరిస్థితులలో అనుకూలంగా ఉంటుంది. NWS-2194 బాద్షా రైతులకు మెరుగైన దిగుబడి, వ్యాధి నిరోధకత మరియు అదనపు ఆదాయ అవకాశాన్ని అందిస్తుంది. రైతులందరూ ఈ కొత్త రకాన్ని ఉపయోగించాలని వారి దిగుబడి లాభాలను పెంచుకోవాలని మేము కోరుతున్నామని తెలిపారు.

జన స్వరం www.janaswaram.com తెలంగాణ

# శ్రీ దుర్గా నవరాత్రి ఉత్సవాలు

**జనస్వరం, హైదరాబాద్ :** శ్రీ దుర్గా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రాంనగర్, అడిక్మెట్ & ముషీరాబాద్ డివిజన్ లోని అమ్మవారిని దర్శించుకొని మాత జాగరణ్ ఇంకా అన్న ప్రసాద కార్యక్రమం లో పాల్గొన్న బి ఆర్ ఎస్ నాయకుడు, నగేష్ ముదిరాజ్, ఈ సందర్భంగా ఆర్గనైజర్లు నరేష్ , శివ, శ్రీహారి మొదలైన వారు పాల్గొన్నారు.



# దుళ్లలో శాస్త్రోక్తంగా సరస్వతీ పూజ. విద్యార్థులతో ప్రత్యేక పూజలు. పర్యావరణం పెంపొందేలా మొక్కలు పంపిణీ

**కడియం, ఆక్టోబర్ 9 (జనస్వరం) :** జిల్లా వ్యాప్తంగా ప్రసిద్ధి గాంచిన కడియం మండలం దుళ్ల మార్కెట్ సెంటర్ లోని శ్రీ శారదా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని సరస్వతీ పూజలను శాస్త్రోత్తంగా నిర్వహించారు. బుధవారం సరస్వతీ దేవీ అలంకరణ తో దర్శంమిచ్చిన అమ్మ వారికి వేద పండితుల మంత్రోఛ్చరణల మధ్య సుమారు వెయ్యి మంది విద్యార్థిని, విద్యార్థులతో ప్రత్యేక పూజలు జరిపారు.. చిన్నారులు తో పాటు తల్లి తండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు జరిపించారు.. అలాగే చిన్నారులకు ఆలయ కమిటీ విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు.. అలాగే సరస్వతీ పూజ ప్రాముఖ్యత తెలుపుతూ పిల్లలతో పూజలు చేయించారు. అనంతరం కమిటీ అధ్యక్షుడు చందన సత్తిబాబు బావ మరిది గొర్రె సురేష్ జ్ఞాపకార్థం భక్తులందరికి పచ్చని మొక్కలు పంపిణీ చేసారు. అలాగే సాయి దుర్గా శ్రీనివాసా నర్సరీ వారు సమ కూర్చిన మొక్కలను పంపిణీ చేసి ప్రతి ఒక్కరూ పర్యావరణ పరి రక్షణ కు పాటు పడాలని పిలుపు నిచ్చారు.. ఆద్యంతం శ్రీ దేవి అమ్మ వారి నామ స్మరణ తో జరిగిన ఈ ప్రత్యేక కుంకుమ పూజల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగ కుండా ఆలయ కమిటీ తగిన చర్యలు తీసుకుంది.. ఈ కార్యక్రమంలో తాతపూడి బాబీ, చందన సత్తి బాబు, కట్టుంగ నాగరాజు, తొట్టా సత్తి బాబు, కవిలి సతీష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు..





# సరస్వతీదేవి అలంకారములో శ్రీ భ్రమరాంబ అమ్మవారు

**పెదకాకాని అక్టోబర్ 09 (జనస్వరం) :** మండల కేంద్రమైన పెదకాకానిలోని శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానములో దసరా నవరాత్రుల 7వరోజు మూలా నక్షత్రం పర్వదినమున శ్రీ సరస్వతీదేవి అలంకారములో భ్రమరాంబ అమ్మవారు భక్తులను అనుగ్రహించినారు. నవరాత్రులు పర్వదినములలో వివిధ ప్రత్యేక అలంకారములలో భ్రమరాంబ అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారని ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. ఉభయదాతలు శ్రీ స్వామి వారి ప్రత్యేక అభిషేకము, అమ్మవారి కుంకుమ పూజలలో పాల్గొన్నారు. నవరాత్రి ఉత్సవములలో భాగముగా సుప్రభాతసేవ, హారతులు, విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనము, పంచగవ్య, ప్రాశన, మహన్యాస పూర్వక ఏకాథ రుద్రాభిషేకములు, నవావరణార్చనలు తదితర పూజలు అర్చకస్వాములు నిర్వహించినారు. సాంస్కృతిక కార్యక్రమములో భాగముగా శ్రీ సప్తస్వర సంగీత ఆకాడమీ, నందిగామ వారిచే భక్తిరంజని, శ్రీమతి రామరాజు లక్ష్మీగారు, గుంటూరు వారిచే వీణా వాయిద్యము, మంజునాథ డాన్స్ ఆకాడమీ, గుంటూరు వారిచే కూచిపూడి నృత్యం, జి.రామబ్రహ్మారెడ్డి, గుంటూరు వారిచే సత్య హరిశ్చంద్ర నాటకం,దసరా నవరాత్రులలో గురువారము శ్రీ భ్రమరాంబ అమ్మవారు శ్రీ దుర్గాదేవి రూపములో భక్తులను అనుగ్రహిస్తారని కావున భక్తులు దేవస్థానమునకు విచ్చేసి శ్రీ భ్రమరాంబ అమ్మవారిని దర్శించుకొని అమ్మ వారి అనుగ్రహమునకు పాత్రులు కావలసినదిగా ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ విజ్ఞప్తి చేశారు.



# ఉపాధి హామీ పథకం పనులను గిరి రైతులు సద్వినియోగం చేసుకోండి

## - ఉపాధి హామీ పథకం ఏపీఓ లక్ష్మినారాయణ మూర్తి

**చింతపల్లి అక్టోబర్ 09 జనస్వరం:** ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు అందిస్తున్న సేవలను గిరి రైతులు సద్వినియోగం చేసుకోవాలని జాతీయ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీవో కె లక్ష్మీనారాయణ మూర్తి అన్నారు. బుధవారం ఆయన స్థానిక పాత్రికేయులతో మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి గాను ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టవలసిన పనులను ప్రస్తుతం గుర్తించబడుతున్నాయన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే పనులను రైతులు సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని సూచించారు. రానున్న ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం ద్వారా నీటి కందకాలు, చెరువులు, ల్యాండ్ లెవలింగ్, చెరువు పూడికతీత, హార్టికల్చర్ తో పాటు, పశువులు మేకల శాలలు, పౌల్ట్రీ (కోళ్ల పెంపకం) కొరకు ఉపాధి హామీ నిధులను వెచ్చించనున్నామని అన్నారు. ఆయా పనులు కావలసిన రైతులు ఈ నెల 15వ తేదీలో జరిగే గ్రామసభలలో హాజరై గ్రామసభ తీర్మానం పొందాలని సూచించారు. గ్రామ సభ తీర్మానం పొందిన రైతులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని కావున ఈ అవకాశాన్ని ప్రతి గిరిజన రైతు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటాం

**ప్రత్తిపాడు, అక్టోబర్ 9 (జనస్వరం) :** తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ అధ్యక్షతన కాకినాడ టీడీపీ కార్యాలయంలో ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై ఎన్నికల పరిశీలకుడు రామ్ భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కూటమి నాయకుల ముఖ్య సమావేశంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పాల్గొన్నారు. జిల్లా నాయకులతో కలిసి ఈ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ, పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలాంటి బాధ్యతలు అప్పగించినా తీసుకోవడంలో వెనుకాడనని, అభ్యర్థి ఘన విజయం ఖాయమైనప్పటికీ, ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని, శక్తివంచన లేకుండా అభ్యర్థి విజయానికి శ్రమిస్తామని అన్నారు. తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్డీఏ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# పట్టుదలతో లక్ష్యాన్ని సాధించిన మహిళ

## — కొల్లు భవానీ

**అశ్వాపురం, అక్టోబర్ 9 (జనస్వరం):** కష్టపడితే ఏదైనా సాధించవచ్చని సాక్షాత్తు నిరూపించిన వ్యక్తి కొల్లు భవాని. మొండికుంట గ్రామానికి చెందిన భవాని, తన పట్టుదలతో, అద్భుతమైన కృషితో తన లక్ష్యాలను సాధించి, తన కృషికి ప్రతిఫలం పొందారు. ఇటీవల విడుదలైన డీఎస్సీ ఫలితాల్లో భవాని విజయం సాధించడం ఆమె ఘనతకు నిదర్శనం. తన కుటుంబ బాధ్యతలను నిర్వహిస్తూ, పిల్లల సంరక్షణలో తపన పడుతూ కూడా భవిష్యత్తు కోసం కృషి చేసి ఉద్యోగం సాధించడం నిజమైన విజయగాథ అని చెప్పవచ్చు. ఈ విజయానికి భవాని తన భర్త కొల్లు సురేష్ రెడ్డి సహకారాన్ని ముఖ్యంగా ప్రస్తావించారు. సురేష్ రెడ్డి సపోర్ట్ తో ఆమె ఎదుగుదలకు ఊపిరిగా నిలవడమే కాకుండా, కుటుంబ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించే సామర్థ్యాన్ని ప్రదర్శించారు. ఈ సమర్థతతోనే భవాని తన విద్యను కొనసాగించడంలో ముందడుగు వేసి, తన కృషికి ప్రతిఫలం పొందారు. గృహిణిగా కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తూ, పిల్లల బాగోగులు చూసుకుంటూ, చదువులో పట్టుదలతో ముందుకు సాగి, బంగారు భవిష్యత్తును తన కుటుంబానికి అందించడమే కాకుండా గ్రామస్థులకు స్ఫూర్తిగా నిలిచారు. భవాని సాధించిన ఈ విజయానికి గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ, ఆమెకు అభినందనలు తెలిపారు.



# అర్హులైన రైతులందరికి కిసాన్ క్రెడిట్ కార్డులు

**పాడేరు జీకే వీధి అక్టోబరు 9 జనస్వరం :** అర్హత కలిగిన రైతులందరకి కిసాన్ క్రెడిట్ అందించాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. బుధ వారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి ఐ టిడి ఏ పి.ఓ.లు, జిల్లా వ్యవసాయాధికారులు, ఉద్యానవన అధికారులు, సెరీ కల్చర్, కాఫీ బోర్డు, స్పైసెస్ బోర్డు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో సాగు చేస్తున్న కాఫీ, ఉద్యానవన తోటలు, జీడి తోటలు, రబ్బరు తోటలు పెంపకం, మిరియాలు సాగులో రైతులు పొందుతున్న ఆదాయం, మార్కెటింగ్ సదుపాయాలు, గిట్టుబాటు ధరలపై సమీక్షించారు. రైతులకు గిట్టుబాటు ధరలు అందించడానికి అవరమైన చర్యలపై అధికారులతో చర్చించారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు బ్యాంకు లింకేజీ అందించాలని సూచించారు. రంప చోడవం డివిజన్ పరిధిలో 34 వేల మంది రైతులు 64 వేల ఎకరాలల్లో జీడి తోటల 3180 ఎకరాల్లో జాఫ్రా తోటలు పెంచు తున్నారని చెప్పారు. 3 వేల మంది రబ్బరు సాగు చేస్తున్నారని అన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేయాలని సూచించారు. రైతు ఉత్పత్తుల విక్రయాలకు డిజిటల్ తూనిక యంత్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పాడేరు ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్ మాట్లాడుతూ 1.9 లక్షల ఎకరాల్లో కాఫీ సాగు చేస్తున్నారని, 75 వేల మెట్రిక్ టన్నుల కాఫీ పళ్లు దిగుబడులు వస్తున్నాయన్నారు. గత ఏడాది కాఫీ రైతులకు కాఫీ పళ్లు కిలోకు రూ.43 లు చెల్లించామని దానికి అదనంగా మరో మూడు రూపాయలు బోనస్ గా అందిస్తున్నామని చెప్పారు. ఈ ఏడాది రెండు వేల టన్నుల కాఫీ పళ్లు సేకరణ లక్ష్యంగా నిర్దేశించామని స్పష్టం చేసారు. నాణ్యమైన కాఫీ పళ్లు సరఫరా చేసే లా లైజాన్ వర్కర్లద్వారా



అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. పామాయిల్ సాగుకు అవసరమైన కార్యచరణ ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా ఉద్యాన వన అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రంపచోడవరం పి. ఓ . కె. సింహాచలం, చింతూరు పి. ఓ అపూర్వ భరత్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్. బి. ఎస్. నంద్, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్ రావు, కాఫీ బోర్డు డి.డి. రమేష్, స్పైసెస్ బోర్డు సీనియర్ క్షేత్ర అధికారి బి. కల్యాణి, జిసిసి డి. ఎం లు సింహా చలం, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పండగపూటా మా కుటుంబాలకు పస్తులేనా...? అరకొర వేతనాలు సకాలంలో చెల్లించరా...!

**చింతపల్లి అక్టోబర్ 09 జనస్వరం :** పండగ రోజుల్లోనూ తమకు పస్తులు తప్పవా... అని కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు సి హెచ్ డబ్ల్యు లు అధికారులను సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే బకాయి పడ్డ 3 నెలల వేతనాలు చెల్లించకపోవడం వలన సుమారు 700 మంది కమ్యూనిటీ హెల్త్ వర్కర్ల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని కమ్యూనిటీ హెల్త్ వర్కర్ల సంఘం అల్లూరి జిల్లా అధ్యక్షురాలు సాగిన పద్మ అన్నారు. సిహెచ్ డబ్ల్యు లతో కలిసి బుధవారం ఆమె మాట్లాడుతూ పాడేరు ఐటీడీఏ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు (సిహెచ్ డబ్ల్యు) సుమారు 700 మంది ఉన్నారన్నారు. తామంతా క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్నప్పటికీ సకాలంలో వేతనాలు చెల్లించకపోవడం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. తమకు ఇచ్చే అరకొర వేతనాలు కూడా నెలలు తరబడి చెల్లించకపోతే ఏమి తిని బ్రతకాలని ఆమె ప్రశ్నించారు. తమ చేత సేవలు చేయించుకుంటున్న ప్రభుత్వం, ఐటిడిఏ అధికారులు తమకు వేతనాలు చెల్లించడంలో మాత్రం ఎందుకు జాప్యం చేస్తున్నారని మండిపడ్డారు, మూడు నెలలుగా వేతనాలు లేకపోవడం వలన తాము ఏమి తిని బతుకుతున్నామో కనీసం అధికారులకు తెలియదా అని ప్రశ్నించారు. పర్వదినాల నాడైనా కుటుంబ సభ్యులకు మంచి తిండి, కొత్త బట్టలు తెచ్చుకునేందుకైనా బకాయి పడ్డ వేతనాలు వెంటనే చెల్లించాలని ఈ సందర్భంగా ఆమె డిమాండ్ చేశారు. బకాయి పడ్డ మూడు నెలల వేతనాలు ఈ నెలలో చెల్లించని పక్షంలో వచ్చే నెలలో చలో ఐటిడిఏ కు సిహెచ్ డబ్ల్యూ ల మంతా కదం తొక్కుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోపినాయక దేబోరా (పావని) సత్యవతి, అప్పలమ్మ, కుమారి, కే బాలమ్మ, లోవ కుమారి లతో పాటు అధిక సంఖ్యలో సి హెచ్ డబ్ల్యు లు పాల్గొన్నారు.



# ఈ నెల 14 నుంచి 19 వరకు పల్లె పండుగ వారోత్సవాలు అభివృద్ధి పనులకు భూమి పూజ వారోత్సవాలు

**పుట్టపర్తి,అక్టోబర్ 09, జనస్వరం :** సమగ్ర గ్రామీణ అభివృద్దే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈనెల 14 నుంచి 19 వరకు పుట్టపర్తి నియోజకవర్గం లో స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో పల్లె పండుగ వారోత్సవ కార్యక్రమాలు చేపట్టనున్నారు. అందులో భాగంగా పుట్టపర్తి నియోజకవర్గం లో రూ.20 కోట్లతో అన్ని పంచాయతీల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో సిసి రోడ్లు, డ్రైనేజీ,కల్వర్టు నిర్మాణ పనులకు భూమి పూజ చేయనున్నారు. ఎమ్మెల్యేతో పాటు పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారు. ఈ అభివృద్ధి పనులను ఉపాధి హామీ పథకం కింద ఈ ఏడాదికి నియోజకవర్గంలో మంజూరైన 20 కోట్ల నిధులతో ఈ పనులు ఆయా పంచాయతీల్లో చేపట్టనున్నారు. ముందుగా కొత్తచెరువు మండలంలో ఈనెల 14న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు కొత్తచెరువు పంచాయతీలో అభివృద్ధి పనులకు స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు,అధికారులతో కలసి భూమి పూజ చేస్తారు.అదే రోజున మండలంలోని లోచర్ల పంచాయతీలో అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తారు.14న కొత్త చెరువు మండలంలోని పంచాయతీలు కొత్త చెరువు, లోచర్ల 15 న పుట్టపర్తి మండలం కప్పల బండ, జగరాజుపల్లి, వెంకటగారిపల్లి,పెడబల్లి పంచాయతీల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేస్తారు. 16న బుక్క పట్నం మండలం, బుక్కపట్నం బుచ్చయ్య గారి పల్లి సిద్దరాంపురం,17 న నల్లమాడ మండలం,నల్లమాడ పంచాయతీలో అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తారు. 18 న ఓడి చెరువు మండలం ఓడి చెరువు,సున్నంపల్లి పంచాయతీల్లో 19న అమడగూరు మండలం,అమడగూరు గుండువారిపల్లి పంచాయతీల్లో ఎమ్మెల్యే చేతుల మీదుగా అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తారు.కావున పుట్టపర్తి నియోజకవర్గం లోని ఆయా మండలాల్లో జరిగే అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చే భూమి పూజ కార్యక్రమానికి పైన ప్రకటించిన తేదీల్లో హాజరవుతారు. ప్రతి ఒక్కరూ హాజరు కాగలరని తెలిపారు.



# డిసీఆర్బీ విభాగం సిబ్బందితో సమీక్ష నిర్వహించిన జిల్లా ఎస్పీ వీరత్న

పుట్టపర్తి, అక్టోబర్ 09 (జనస్వరం) : డిసిఆర్బి శాఖ చాలా కీలకమైనది, అన్ని కేసులపై అవగాహన పెంచుకొని బాగా పనిచేయాలని జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న ఐపీఎస్ సూచించారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఎస్పీ చాంబర్లో డిసిఆర్బి (వింగ్) విభాగ సిబ్బందితో జిల్లా ఎస్పీ రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు క్రైమ్ కేసులు, ఎస్సీ ఎస్టీ, లోకాయుక్త, రౌడీషీటర్లు, చోరీలు, బోర్డర్ పోలీస్ స్టేషన్లలో జరిగే నేరాలు, క్రిమినల్స్, ఫ్యాక్షన్ గ్రామాలపై సమీక్షించారు. జిల్లాలో జరిగే నేరాలపై ముందస్తు సమాచారం సిబ్బంది అందుకోవడం ద్వారా అన్ని పోలీస్ స్టేషన్లలో నేరాల నియంత్రణ జరుగుతుందన్నారు. ప్రధాన కేసులపై దృష్టి పెట్టాలని, ముందస్తు టెక్నాలజీని ఎలా ఉపయోగించుకోవాలో సిబ్బందికి క్షుణంగా తెలుసుకోవాలని ఎస్పీ గారు సూచించారు. సిబ్బందికి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అందరూ ఒక టీం వర్క్‌లా పనిచేయాలని ఎస్పీ సిబ్బందికి ఆదేశించారు. ఈ సమావేశంలో డిసిఆర్బి సీఐ శ్రీనివాసులు, ఐటీ కోర్ టీం సిబ్బంది సుదర్శన్ రెడ్డి, డిసిఆర్బి సిబ్బంది పాల్గొన్నారు.



# రూ. 20 వేలు ఆర్థిక సహాయం



**జగ్గంపేట అక్టోబర్ 9 (జనస్వరం) :** పేద కుటుంబాలలో ఆడబిడ్డలకు వివాహం జరిపించే సమయంలో తల్లిదండ్రులకు ఆసరాగా ఉండాలని లక్ష్యంతో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం ఆనందంగా ఉందని జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ చైర్మన్ జ్యోతుల మణి అన్నారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గంలో క్రమం తప్పకుండా అమలు చేస్తామని అన్నారు. గోకవరం మండలం తిరుమలాయపాలెం గ్రామంలో అలాపు కృష్ణారావు కుమార్తె దేవి అప్పలదొర వివాహ వేడుకకు హాజరైన జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ చైర్మన్ జ్యోతుల మణి నూతన దంపతులకు 20 వేల రూపాయలు చెక్కును అందించారు. పేద ఇంటి ఆడబిడ్డ పెళ్ళికి 9 రోజుల ముందు ఫౌండేషన్ కార్యాలయం వివరాలు నమోదు చేసుకుని తెలియజేస్తే సహాయాన్ని అందిస్తామని ఫౌండేషన్ కమిటీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పురం శెట్టి శివాజీ, వల్లేపల్లి సత్యనారాయణ, ఉండమట్ల దొరబాబు, మణికంఠ, బస్వా చిన్నబాబు, జ్యోతుల సత్యమూర్తి, కోనేటి వెంకటేశ్వరరావు, ఫౌండేషన్ కమిటీ గద్దె మారుతి, తోలేటి సూర్యనారాయణ, కంటే ఉదయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# చండీయాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట అక్టోబర్ 9 (జనస్వరం) :** గండేపల్లి మండలం మురారి గ్రామంలో గుబ్బలమ్మ ఆలయం లో దసరా శరన్నవరాత్రులు పురస్కరించుకుని మురారి గ్రామ ఉపసర్పంచ్ జాస్తి వసంత్ లక్ష్మీ దుర్గ దంపతులు చండీ యాగం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై వసంత్ దంపతులను ఆశీర్వదించి గుబ్బలమ్మ అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి, జగ్గంపేట మండలాలు టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు, మారిశెట్టి భద్రం, పాలకుర్తి ఆదినారాయణ, గండేపల్లి తెలుగు యువత అధ్యక్షులు కుంచె రామకృష్ణ, బొల్లం రెడ్డి రామకృష్ణ, భూపాలపట్నం ప్రసాద్, గోరిజాల వెంకన్న దొర, కానుకొలను సతీష్, ఉండవల్లి బుల్లి రాజు, గద్దె అబ్బన్న, వాలిన బూసి బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 12న పుట్టపర్తి శిల్పారామంలో ఘనంగా దసరా ఉత్సవాలు




**పుట్టపర్తి అక్టోబర్ 09, జనస్వరం :** కళలను పోషించడానికి,కళాకారులను ప్రోత్సహించడానికి,సంస్కృతి సాంప్రదాయాల సమాహారం అయిన శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి శిల్పారామం నందు ఈనెల 12న విజయదశమి పండుగను పురస్కరించుకుని దసరా సంబరాలు నిర్వహిస్తున్నామని శిల్పారామం పరిపాలన అధికారి రమేష్ రెడ్డి తెలిపారు. మరి ముఖ్యంగా పండగ రోజు సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వ ర కు జ బ ర్ద స్ట్ ఆర్టిస్ట్ బుల్లెట్ భాస్కర్ ,నరేష్ మరియు ఫైమా గార్లచే గొప్ప కామిడి ప్రోగ్రామ్ మరియు చిత్తూరు జిల్లా కళాతరంగిణి వారిచే డీజే పాటలతో డ్యాన్సులు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలకు ఆర్థిక సహాయ సహకారాలు అందించిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మరియు పుట్టపర్తి పట్టణ పెద్దలకు ఏ.వో రమేష్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కావున పుట్టపర్తి పరిసర ప్రాంత ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని దిగ్విజయం చేయవలసినదిగా కోరారు.




# శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన , నూతన డి.ఎస్.పి..




**పుట్టపర్తి, అక్టోబర్ 09, జనస్వరం :** పుట్టపర్తి డీఎస్పీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన విజయ్ కుమార్,ఎస్పీ చాంబర్లో,ఈరోజు జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న ని మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.పుట్టపర్తి సబ్ డివిజన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు అడ్డుకట్టు వేసే విధంగా చర్యలు చేపట్టాలని ఎస్పీ సూచించారు.

# గ్యాస్ లబ్ధిదారులకు ఉత్తరాలు అందుచేత



**భైంసా అక్టోబర్ 9 జనస్వరం :** పెరుగుతున్న గ్యాస్ ధరలతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న వేళ అధికారంలోకి వస్తే తెలంగాణలో రూ.500 కే గ్యాస్ సిలిండర్ అందిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. తాజాగా జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. ఇప్పుడు ఎన్నికల హామీల అమలుపై దృష్టి సారించింది. ఈ క్రమంలోనే మహాలక్ష్మి పథకం అమలుకు సంబంధించి చర్యలు చేపట్టింది. దానికి విధివిధానాలు రూపొందించింది,మహాలక్ష్మి పథకం అమలుపై రేవంత్ సర్కార్ కసరత్తు చేస్తూ రూ.500 కే గ్యాస్ సిలిండర్ అందించేందుకు ఏర్పాట్లు ప్రాథమికంగా అంచనా వేసి పౌరసరఫరాలశాఖకు అప్పగించింది.ఆయా ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా పాలన కేంద్రం ఏర్పాటు చేసి ప్రజలు దగ్గర నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. మహాలక్ష్మి పథకం కింద అర్హులైన వారికి ఐదు వందలకే సిలిండర్ ఇచ్చేందుకు ఇప్పుడు వరకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న విషయం తెలిసిందే. దేగాం గ్రామంలో ఐదు వందలకే సిలిండర్ అర్హులు ఉన్న వాళ్లకు జాతీయ ప్రజా పంపిణీ వ్యవస్థ డీలర్ బి. మాణిక్యం రేషన్ బియ్యం తీసుకుంటున్న గ్రామ ప్రజలకు రాష్ట్ర ముఖ్య మంత్రితో పాటు ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి ఫోటోతో ఉన్న ఉత్తరం అందచేశారు.

# ఈ - పంట నమోదుపై సూపర్ చెక్ నిర్వహించిన జిల్లా కలెక్టర్



**నంద్యాల అక్టోబర్ 9 జనస్వరం :** రైతులు వేసిన ప్రతి పంటను ఈ క్రాఫ్ బుకింగ్ చేస్తూ వివరాలను పొందుపరచాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వ్యవసాయ అధికారులను ఆదేశించారు. బుధవారం నంద్యాల మండలం కానాల గ్రామం, మహానంది మండలం అల్లినగరం గ్రామాలలో రైతులు వేసిన వరి, మిరప పంటల ఈ క్రాఫ్ట్ బుకింగ్ నమోదులపై సూపర్ చెక్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు వేసిన ప్రతి పంటను ఈ క్రాఫ్ బుకింగ్ చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. వాస్తవ సాగుదారులు వేసిన ప్రతి పంటను ఇ పంటలో నమోదు చేయడంతో పాటు ఇ పంట లో పొందుపరిచిన రైతులందరికీ ఈకేవైసి చేయించే ప్రక్రియ తక్షణమే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రైతుల ఈకేవైసీ ప్రక్రియ బుధవారం చివరి రోజు అయినందున 100 శాతం పూర్తి కావాలని రెవిన్యూ, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే రైతులు కూడా వారు వేసిన పంటను ఇ పంటలో నమోదు చేసుకోవడంతోపాటు ఈకేవైసీ పూర్తి చేసుకునేందుకు వ్యవసాయ అధికారుల వెంట పడాలని రైతులను సూచించారు. ఇ పంట లో నమోదు చేయించుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వం ద్వారా పంట నష్ట పరిహారం, పంటల బీమా, మద్దతు ధరతో పంటల కొనుగోలు తదితర ప్రయోజనాలు అందుతాయని కలెక్టర్ రైతులకు వివరించారు.తొలుత నంద్యాల మండలం కానాల గ్రామంలో రైతులు వేసిన మిరప, వరి పంటలను సందర్శించి ఇ పంటలో పొందుపరిచిన రైతు వివరాలు, సర్వే నంబరు, పంట, నీటి వసతి సరిగా నమోదు చేశారో లేదో అని పరిశీలిస్తూ సూపర్ చెక్ నిర్వహించారు. అనంతరం మహానంది మండలం అల్లినగరం గ్రామాలలో రైతులు వేసిన అరటి పంటల ఈ క్రాఫ్ట్ బుకింగ్ నమోదులను నిశితంగా పరిశీలిస్తూ ధృవీకరించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు డి.రాజశేఖర్, మండల వ్యవసాయ అధికారి ఇ. ప్రసాద రావు, కానాల, అల్లినగరం గ్రామాల వ్యవసాయ అధికారులు వీఆర్వోలు, రైతులు పాల్గొన్నారు.

# ఉద్యోగులలో పెరుగుచున్న అసంతృప్తి - దసరా కై నా ఐ ఆర్ ప్రకటిస్తారా ? : ఎస్టియూ జిల్లా శాఖ

**నంద్యాల అక్టోబర్ 9 జనస్వరం :** ఉద్యోగ ఉపాధ్యాయులు గత ప్రభుత్వ కాలంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామని, ఉమ్మడి కూటమి ప్రభుత్వం అధికారంలోకి నాలుగు నెలలు సమయం దాటిపోయిందని, వారికి ఇవ్వవలసిన మధ్యంతర భృతిని రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మౌలాలి అజాం బేగ్ రాష్ట్ర అదనపు మాజీ కార్యదర్శి శివ ప్రసాద్ రెడ్డి లు పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రమైన ఎస్టీయూ కార్యాలయంలో ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఉద్యోగ, ఉపాధ్యాయ,కార్మిక పెన్షనర్లకు కరువు భత్యం, సరెండరిలీవు ,పి ఎఫ్ , ఏపీజీల్ ఐ రుణాల మంజూరు లోను, 11వ పి ఆర్ సి అరియర్స్, మంజూరు చేయకుండా మభ్యపెట్టడంతో విసిగిన ఉద్యోగ, ఉపాధ్యాయ,కార్మిక పెన్షనర్లు కూటమి ప్రభుత్వానికి గెలిపించారని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడి 120 రోజులు దాటినా ముఖ్యమంత్రి ,విద్యా శాఖ మంత్రి ఉద్యోగ సంఘాలతో ఒక్క ప్రత్యక్ష సమావేశం నిర్వహించక పోవడం, కనీసం ఉగ్యోగులకు రావలసిన బకాయిలు,అరియర్స్ పై శ్వేతపత్రం విడుదల చేయక పోవడం పట్ల ఉద్యోగ, ఉపాధ్యాయ,కార్మిక పెన్షనర్లలో రోజు రోజుకు అసంతృప్తి పెరుగుచున్నదని వాపోయారు. ముఖ్యమంత్రి దసరా పండుగ సందర్భంగా ఉద్యోగ, ఉపాధ్యాయ,కార్మిక పెన్షనర్లకు ఆర్థిక వరాలు ప్రకటించే ఆనవాయితీ ఉన్నందున ఈ దసరాకు మధ్యంతర భృతి, 2022 నుండి పెండింగులో ఉన్న సరెండర్ లీవు అరియర్స్ ప్రకటన ఉంటుందని ఉద్యోగ, ఉపాధ్యాయ,కార్మిక పెన్షనర్లు ఉత్కంఠంగా ఎదురుచూస్తున్నారు. ఒకవేళ దసరా పండుగ సందర్భంగా కూడా ఎలాంటి ఆర్థిక ప్రయోజనాలు ఇవ్వకుండా ఉసూరుమనిపిస్తే దసరా తరువాత ఉద్యమాలకు సిద్ధమవుతామని, ప్రభుత్వంలో ఎవరు ఉన్న ఉద్యోగుల సంక్షేమం విస్మరిస్తే ఉద్యోగ, ఉపాధ్యాయ,కార్మిక పెన్షనర్లకు ఉద్యమాలే శరణ్యం అని తెలియజేశారు. ఉద్యోగులు కూడా ప్రజల్లో భాగమని ఉద్యోగుల సంక్షేమ పట్ల కూడా ప్రభుత్వాలు దృష్టి సారించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు మండల బాధ్యులు నాగేశ్వర నాయక్, ఎస్ టి యు నాయకులు గోపాలకృష్ణ మరియు దేవేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# మహా నగరాలకే పరిమితమైన విశేష పరికరాలు మన నంద్యాలలో



**నంద్యాల అక్టోబర్ 9 జనస్వరం :** నంద్యాల జిల్లా నూతనంగా ఏర్పడటంతో మహా నగరాలకే పరిమితమైన విశేష పరికరాలైన ఎలక్ట్రానిక్ వీల్ చైర్ తో పాటు సపోర్టింగ్ పేషెంట్స్ ఫర్ బెటర్ హెల్త్ అనే నూతన కాన్సెప్ట్ తో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని నిర్వాహకులు రెంటాల మారుతి కుమార్,దేవర శెట్టి శ్రీనివాస్, పిడతల నాగార్జున రెడ్డి లు పేర్కొన్నారు. నంద్యాల జిల్లా కేంద్రమైనందున ఇక్కడ ఉన్నటువంటి అనేక హెల్త్ ప్రాబ్లమ్స్ తో ఇబ్బంది పడుతున్న వారు ఇక్కడ ఏర్పాటుచేసిన పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని శ్రీ రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ జి రామకృష్ణారెడ్డి,ఇండియన్ మెడికల్ అసోసియేషన రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ గుర్రాల రవికృష్ణ, ఇఎన్ టీ స్పెషలిస్ట్ డాక్టర్ చిత్తలూరి మధుసూదన్ రావు, డాక్టర్ రోహిణి, సముద్రాల సూరయ్య, హోటల్ అధినేత రాఘవేంద్రరావు, బిఎస్ఎన్ఎల్ ఎస్డిఓపి వేణుగోపాల్, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, నాగార్జున య్య లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన నంద్యాలలో ఇప్పటికీ అనే ఆధునికరన హాస్పిటల్స్ తో పాటు పలు షాపింగ్ మాల్ లో కూడా ఏర్పడ్డాయి. మంచి కమర్షియల్ సెంటర్ గా నంద్యాల రోజురోజుకు అభివృద్ధి చెందుతుందన్నారు. నంద్యాల జిల్లా ప్రాంత ప్రజలు ఈ స్కంద సర్జికల్స్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అందరికీ అందుబాటులో ఉండే ప్రామాణికాలను ఇందులో పొందుపరిచామని తెలిపారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# మంచినీటి కష్టాలు రోడ్లో ఖాళీ బిందెలతో మహిళలు ప్రత్యక్షం

**గూడెం కొత్త వీధి, అక్టోబర్ 9 జనస్వరం :** మండలంలోని రింతాడ పంచాయతీ పరిధిలో ఉన్న నూతి బంధ గ్రామస్తులకు మంచినీటి కష్టాలు మోటర్ పాడై నాలుగు రోజులు అవుతున్న గ్రామ పంచాయతీకి సమాచారం అందించినప్పటికీ ఇప్పటిదాకా ఏ అధికారి ఏ ప్రజా ప్రతినిధి కూడా వచ్చి మా గ్రామానికి సందర్శించలేదని ఆ గ్రామ మహిళలు కాళీ నీళ్ల బిందెలు పట్టుకొని రింతాడ రోడ్లో ప్రత్యక్షం అయ్యి వారి గోడును విన్నవించుకున్నారు. ఈ సమస్య పై వెంటనే ప్రజాప్రతినిధులు మరియు అధికారులు స్పందించి ఈ మంచి నీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.



# భాను మాస్టర్ సేవా దృక్పథం ప్రశంసనీయం : మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్

**చీరాల, అక్టోబర్ 09, జనస్వరం :** జిల్లా నేషనల్ గ్రీన్ కోర్ కోఆర్డినేటర్, నేతాజీ సేవాసమితి ప్రధాన కార్యదర్శి, ఆదర్శ ఉపాధ్యాయులు పవని భాను చంద్ర మూర్తి (భాను మాస్టర్) సేవా దృక్పథం ప్రశంసనీయమని, పర్యావరణ పరిరక్షణకై ఆయన ఆలోచన తీరు స్ఫూర్తిదాయకమని చీరాల మున్సిపల్ నూతన కమిషనర్ అబ్దుల్ రషీద్ భాను మాస్టర్ను అభినందించారు. బుధవారం, నేతాజీ సేవాసమితి ప్రతినిధులు చీరాల నూతన కమిషనర్ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. మున్సిపల్ కమిషనర్ చేతుల మీదుగా, సొంత ఖర్చుతో జిల్లా నేషనల్ గ్రీన్ కోర్ కోఆర్డినేటర్ పవని భాను చంద్ర మూర్తి పంపిణీ చేస్తున్న గుడ్డ సంచులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రషీద్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకై అందరూ ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని నిషేధించి, గుడ్డ సంచులను వాడాలని పిలుపునిచ్చారు. సొంత ఖర్చుతో గుడ్డ సంచులు పంపిణీ చేస్తూ, ఆదర్శంగా నిలిచిన భాను మాస్టర్ ఆలోచన అందరికీ స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించాలనుకునే ప్రతి ఒక్కరూ, బజారుకు వెళ్లి ఏవైనా వస్తువులు కొనుగోలు చేసే సమయంలో వాటిని తెచ్చుకునేందుకు గుడ్డతో చేసిన సంచులను మాత్రమే తీసుకెళ్లాలని ఆయన అన్నారు. 100 గుడ్డ సంచులను మున్సిపల్ సిబ్బందికి పంపిణీ చేసేందుకు అందజేశారు. కమిషనర్ రషీద్ ప్రజలు తమ వంతు బాధ్యతగా ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని విడనాడి, గుడ్డ సంచుల వాడకాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. అలాగే, కాలువల్లో వ్యర్థాలు వేయకుండా చెత్త తరలించే వాహనాలకు అందించాలని ఆయన చెప్పారు. పర్యావరణానికి ప్రమాదకరమైన రీతిలో తయారుచేసిన ప్లాస్టిక్ కవర్లు విక్రయించే వారిపై, వినియోగించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నేతాజీ సేవాసమితి అధ్యక్షులు చుండూరి కృష్ణమూర్తి, సమితి ప్రతినిధులు కనపర్తి రామారావు, జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్, భాను చంద్ర మూర్తి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నర్సీపట్నం వద్దు - పాడేరు ముద్దు : చింతపల్లి ఎంపీపీ అనూష దేవి

**చింతపల్లి అక్టోబర్ 09 జనస్వరం ;** అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంగా నర్సీపట్నం వద్దు పాడేరు ముద్దు అని స్థానిక ఎంపీపీ కోరాబు అనూష దేవి అన్నారు. బుధవారం స్థానిక జడ్పిటిసి పోతురాజు బాలయ్య తో కలిసి ఎంపీపీ కార్యాలయంలో స్థానిక పాత్రికేయులతో మాట్లాడుతూ 5వ షెడ్యూల్ ఏరియా గా ఉన్న గిరిజన ప్రాంతం ఎన్నో ఏళ్లుగా మైదాన ప్రాంతంతో కలిసి ఉండి, జిల్లా కేంద్రాలుగా మైదాన ప్రాంతాలు ఉండటం వలన గిరిజన ప్రాంత ప్రజలు వారి హక్కులను అనేక విధాలుగా నష్టపోయారని అన్నారు. ఈ విషయాలన్నీ గ్రహించిన నాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గిరిజన ప్రాంత ప్రజలకు ప్రత్యేక జిల్లా ఉండాలనే సద్దుదేశంతో పాడేరు రంపచోడవరం ఐటీడీఏ పరిధిలో ఉన్న 22 మండలాలను కలిపి ఒక గిరిజన జిల్లాగా ఏర్పాటు చేసి ఆ జిల్లాకు స్వాతంత్ర్య సమరయోధుడు మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు పేరున నామకరణం చేశారని అన్నారు. గిరిజన ప్రజల పట్ల వైయస్ జగన్మోహన్ రెడ్డి చూపించిన ప్రేమను తుడిచివేసి తన మార్కు చూపించాలన్న దురుద్దేశంతో కూటమి ప్రభుత్వం జిల్లాల విభజన అంశం తెరపైకి తెచ్చి గిరిజన ప్రజలలో అభద్రత భావం సృష్టించిందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్ని జిమ్మిక్కులు చేసినా వైఎస్ జగన్మోహన్ రెడ్డి మార్కును ప్రజల నుండి చెరిపివేయడం అంత సులభం కాదని అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకువచ్చిన సచివాలయ వ్యవస్థ, వాలంటరీ వ్యవస్థ, సంక్షేమ పథకాలు, పారదర్శక పాలనను ప్రజల మనసు నుండి తుడిచివేయడం అంత సులభతరం కాదని అన్నారు. సూపర్ సిక్స్ హామీల నుండి ప్రభుత్వం తప్పించుకునేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న జిమిక్కులలో ఇది ఒక భాగం అని కూటమి ప్రభుత్వం జిమ్మిక్కులను ప్రజలు ఇప్పటికే గ్రహించారని, రానున్న స్థానిక ఎన్నికలలో కూటమి ప్రభుత్వానికి సరైన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సాగిన వెంగళరావు, స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత, కొమ్మంగి ఎంపీటీసీ రూతు, బలపం సర్పంచ్ కొర్ర రమేష్ నాయుడు, వైసీపీ సీనియర్ నాయకులు భూసారి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో భవానీలకు పండ్లు, మజ్జిగ పంచిన బిజెపి నేతలు

**కిర్లంపూడి, అక్టోబర్ 8 ( జనస్వరం) :** విజయదశమి సందర్భంగా నవరాత్రులు తొమ్మిది రోజులు భవానీలు ఎంతో భక్తిశ్రద్ధలతో ఆచరించి విజయవాడ దుర్గమ్మ దర్శనానికి వెళ్తున్న భవానీలకు కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం కృష్ణవరం టోల్ ప్లాజా వద్ద భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు యాడాలి రాంబాబు ఆధ్వర్యంలో ప్రతిరోజు నవరాత్రుల మొదటి నుంచి తొమ్మిదో రోజు వరకు పాదయాత్ర చేస్తూ దుర్గామాత దర్శనానికి వెళ్తున్న భవానీలకు ఎంతో భక్తి శ్రద్ధాలతో మజ్జిగ,పండ్లు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని మండల అధ్యక్షుడు యడాలి రాంబాబు అన్నారు.ఈ కార్యక్రమంలో జ్యోతుల దుర్గాప్రసాద్,ఏనుగుపిల్లి జలబాబు తదితరులు పాల్గొన్నారు.



Owned by : Sake Naresh (Chairman) - 9642067900, Managed by : Jammu Sai Kalyan (Managing Director) - 7013030690, Mahendra (Sub editor) - 9866140211
REGD NO :APTEL 16144, Mail Id : janaswaramnews@gmail.com Dr.no : 9-35-4A, Illipilli Narasimha Rao Street, Opp KBN College, Kothapeta, Vijayawada - 520001.

# జన జాగృతి సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా రైతు క్షేత్ర దినోత్సవం

**తనకల్లు, అక్టోబర్ 09, జనస్వరం :** తనకల్లు మండల పరిధిలోని గొళ్ళ పల్లిలో జనజాగృతి సంస్థ అద్వర్యంలో ఘనంగా రైతు దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అథితిగా అగ్రికల్చర్ ఏ డి సత్యనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతులు అందరు ప్రకృతి వ్యవసాయం పై శ్రద్ద చూపాలన్నారు.తక్కువ పెట్టుబడితో,ఎక్కవ ఆదాయం పొందే విదంగా వ్యవసాయ పద్ధతులు నేర్చుకోవాలన్నారు.రైతులు వేసిన చిరుధాన్య పంటలు చూసినప్పడు చాలా ఆనందం కలిగిందన్నారు.ప్రకృతి వ్యవసాయం తో జనజాగృతి సంస్థ ఆధ్వర్యంలో పండించిన కొర్రలు, సామలు,కిచెన్ గార్డెన్,నవధాన్య ప్లాట్స్ చూసివాటి ప్రాముఖ్య తను రైతులకు వివరించడం జరిగింది. కావున ప్రతి రైతు పురుగు మందులు లేని వ్యవసాయం చేయాసి అందురు ఆరోగ్యంగా ఉండాలని అయన ఈ సందర్భంగా రైతులకు తెలియజేశారు.బీడు భూములను సాగు భూములుగా చేయాలన్నారు ఉత్పత్తి ఖర్చులు తగ్గించు చుకోవాలంటే న్యాచురల్ వ్యవసాయ పద్ధతులు అలవాటు చేసుకొంటే మంచి ఆదాయం వస్తుందన్నారు.ఈ కార్యక్రమం లో అగ్రికల్చర్ శాస్త్ర వేత్త నరసింహులు,వ్యవసాయ అధికారి శ్రీహరినాయక్,వాసన్ సంస్థ ప్రతినిధి ఉత్తప్ప,కీటక పరిశోద కులు రమేష్ నాయక్,ఆత్మ ప్రతినిధి మౌనిక,ఎపి మాస్ వాసు దేవరెడ్డి,వెటనరి విజయకుమార్ నాయక్, ఎన్,ఆర్ జీ యస్ రషీద్,జనజాగృతి సంస్థ ప్రతినిధులు సీ.ఈ.ఓ బాలరాం, ప్రాజెక్టు మేనేజర్ రాంప్రసాద్, ఐ. బి. శ్రీనివాసులురెడ్డి,ఎన్. ఎఫ్.సుప్రియ,డేట ఎమ్.ఐ.ఎస్.చంద్రమోహసన్, ఫైనాన్స్ ఆఫీసర్ హరికృష్ణ.సి ఆర్ పి.లు శ్రీనాథ్ రెడ్డి,కిరణ్ కుమార్ రెడ్డి,గరుడప్ప,రమణ నాయక్,హరీష్ నాయక్ , ధరణి,విశ్వనాథ్,వెంకటేష్ మరియు,గ్రామ రైతులు పాల్గొన్నారు.





# ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా అన్నసమారాధన



**పాయకరావుపేట, అక్టోబరు 9, జనస్వరం :** పట్టణంలోని చిత్రమందిర్ థియేటర్ వద్ద బుధవారం ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో వినాయకుని అన్నసరారాధన ఘనంగా నిర్వహించారు. ఇక్కడ వినాయక చవితి పండుగ సంధర్భంగా స్వామి వారి భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన నాయకులు, కార్యకర్తలు స్వామి వారికి నవరాత్రులు ఘనంగా నిర్వహించి ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం గణేష్ నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా బుధవారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు, పార్టీ సీనియర్ నాయకులు చింతకాయల రాంబాబు, ఎమ్మార్పీఎస్ నాయకులు తుమ్మలపల్లి లక్ష్మణరావు, గంపల చినరాజు, సలికే అచ్చిరాజు, వేమగిరి లక్ష్మణ్, తుమ్మలపల్లి సతీష్, ముంజులూరి దుర్గ ప్రసాద్, సలికే చిట్టిబాబు, తుమ్మలపల్లి సురేష్ , సలికే అప్పలకొండ తదితరులు పాల్గొన్నారు.

# పాయకరావుపేటలో 18 వైన్ షాపులకు 170 ధరఖాస్తులు



**పాయకరావుపేట,అక్టోబరు 9, జనస్వరం :** పాయకరావుపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ప్రభుత్వం కేటాయించిన18 వైన్ షాపులకు ఇప్పటివరకూ 170 ధరఖాస్తులు వచ్చాయని పాయకరావుపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ సిఐ జి శ్రీనివాసులు తెలిపారు. బుధవారం "లీడర్" పత్రిక విలేకరితో మాట్లాడుతూ... ఈ వైన్ షాపుల కోసం ధరఖాస్తు చేసుకొనేందుకు ప్రభుత్వం మరో రెండు రోజులు గడువు పెంచిందని చెప్పారు. ఈ నెల 11 వ తేదీ సాయంత్రం 7 గంటల వరకూ తమ కార్యాలయంలో ఆన్ లైన్, ఆఫ్ లైన్ పద్దతిలో ధరఖాస్తులు అందజేయవచ్చునని అన్నారు. ఈ నెల 14 న అనకాపల్లి పాత బస్టాండ్ ప్రక్కన ఉన్న శ్రీ ఉప్పల చంద్రశేఖర్ కళ్యాణ మండపంలో ఉదయం 8 గంటల నుంచీ లాటరీ పద్దతిలో ధరఖాస్తుదారులను ఎంపిక చేస్తామన్నారు. ఈ నెల 15 వరకూ ప్రభుత్వ వైన్ షాపులు పనిచేస్తాయని, 16 నుంచి క్రొత్త వైన్ షాపులు ప్రారంభమవుతాయని సిఐ శ్రీనివాసులు తెలియజేశారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును సాలువాతో సత్కరించిన "తెలుగు శక్తి" బి.వి.రామ్

- **అధికారులు ఇంకా వైసిపి హయాంలోనే ఉన్నామని భావిస్తున్నరని ఫిర్యాదు**
- **విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారుల పైన చర్యలు తీసుకోవాలి**
- **శారదా పీఠం, జీవీఎంసీ హార్టికల్చర్ విభాగాల అక్రమాలపైనా ఫిర్యాదు**



**ఢిల్లీ, అక్టోబర్ 9 (జనస్వరం) :** కూటమి ప్రభుత్వం ఏర్పడి 120 రోజులు పూర్తయినప్పటికీ అధికారులు ఇంకా వైసీపీ ప్రభుత్వంలోనే ఉన్నామనే భ్రమలో ఉన్నారని .. తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ను దేశ రాజధాని ఢిల్లీలో వన్ - జన్ పథ్ లో బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ కలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడును సాలువాతో ఘనంగ సత్కరించామన్నారు. రాష్ట్రంలో ప్రజా పరిపాలనకు 120 రోజులు పూర్తి అయిందని అభినందించామని తెలిపారు. ఇదే క్రమంలో రాష్ట్రంలో అధికారులు అనుసరిస్తున్న వైఖరి ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లామన్నారు. ముఖ్యంగా విశాఖ చినముషిడివాడలోని శారదాపీఠంలో అక్రమాలపై అధికారులు స్పందించడం లేదని పేర్కొన్నారు. హిందూయిజం పేరుతో ప్రజలను మోసం చేస్తున్న ఎస్.ఎన్.పాల్ (స్వరూపానందేంద్ర సరస్వతి) ను అధికారులు ఎందుకు ఉపేక్షిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ప్రజలు రాకపోకలు సాగించే ప్రధాన రహదారిని తన ఆధీనంలోకి తెచ్చుకొని ఇబ్బందులను కలిగిస్తున్నారని అన్నారు. మరో వైపు శారదా పీఠానికి సంబంధించి గోశాలను గెడ్డ స్థలాన్ని ఆక్రమించి నిర్మించారని ఆరోపించారు. ఇవన్నీ కూడా అధికారులకు తెలిసి జరుగుతున్నాయో.. లేక తెలియక జరుగుతున్నాయో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై కూడా చర్యలు తెలుసుకోవాలన్నారు. గత వైసిపి ప్రభుత్వానికి తొత్తులా వ్యవహరించిన ఎస్.ఎన్.పాల్ భీమిలిలో 15 ఎకరాల ప్రభుత్వ భూమిని దక్కించుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఆ భూమిని స్వాధీనం చేసుకొని విశాఖ నుంచి పాత్రికేయులకు కేటాయించాలని ఈ సందర్భంగా రామ్ డిమాండ్ చేశారు. ఇప్పటికే ఇదే విషయమై ఇటు జిల్లా కలెక్టర్ నుంచి అటు రాష్ట్రపతి వరకు ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు. ఏది ఏమైనా శారదా పీఠం అక్రమ కార్యకలాపాలను నిరోధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు విజ్ఞప్తి చేశామని, ఈ సందర్భంగా రామ్ తెలిపారు. శారదాపీఠం అక్రమాలపై సిబిఐ ద్వారా విచారణ జరిపించాల్సిన అవసరం ఉందన్నారు. అంతేకాకుండా జీవీఎంసీ హార్టికల్చర్ విభాగంలో అక్రమాలు కొనసాగుతున్నట్టుగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లామన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ లో శాశ్వత ఉద్యోగులుగా పనిచేస్తున్న ఇద్దరు వ్యక్తుల భార్యలకు హార్టికల్చర్ నిర్వహణకు సంబంధించి టెండర్లను నిబంధనలను తుంగలోకి తొక్కి మరీ కట్టబెట్టారన్నారు. ఈ అంశంపైనా జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశామని బి.వి.రామ్ తెలిపారు.

# కలెక్టర్ ను కలిసిన నల్లాని రాజేశ్వరి



**అనంతపురము, అక్టోబర్ 9 :** ప్రముఖ విద్యావేత్త, రచయిత్రి, కవయిత్రి, సామాజికవేత్త, కేంద్ర ప్రభుత్వ "రాజ్యమహిళా సమ్మాన్" అవార్డు గ్రహీత, ఎన్.ఆర్.ఐ. ఫౌండేషన్ ఛైర్ పర్సన్ నల్లాని రాజేశ్వరి మంగళవారం జిల్లా కలెక్టర్ డా. వి. వినోద్ కుమార్ ను కలిసారు. కలెక్టరేట్ లోని ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. తాను రచించిన వ్యాసాల సంపుటి "సాధికారత", స్వీయ కవితాసంపుటి "బంగారుతల్లి" పుస్తకాలను కలెక్టర్ కు బహుకరించారు. బాలల హక్కుల పరిరక్షణ, బాలికావిద్య, మహిళా సాధికారత కోసం తాను చేస్తున్న కార్యక్రమాలను నల్లాని వివరించారు. గతంలో తాను జిల్లా బాలల సంక్షేమ సమితి (సిడబ్ల్యుసి) ఛైర్ పర్సన్ గా బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు, అనాథ పిల్లల సంరక్షణ, వీధిబాలల సంక్షేమానికి చేసిన కృషిని ప్రత్యేకంగా నివేదించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నల్లాని సేవలను ప్రశంసించారు. ఆమె వెంట ఎన్. ఆర్.ఐ. ఫౌండేషన్ సిఇఓ గుత్తా హరిసర్వోత్తమ నాయుడు వున్నారు.

# ప్రొఫెసర్ జి.వి రమణకు దసరా పురస్కారం

## - అభినందించిన నల్లాని రాజేశ్వరి



**అనంతపురము, అక్టోబర్ 9:** శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం సోషియాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ జివి రమణకు దసరా పురస్కారం లభించింది. అవని వారధి ఛారిటబుల్ ట్రస్ట్, హైదరాబాద్ వారు సమాజ సేవ చేస్తున్న వారికి దసరా పురస్కారాన్ని ప్రతి ఏటా అందిస్తారు. వివిధ రంగాల్లో చేస్తున్న సేవలకు గాను ఎస్కేయూ ప్రొఫెసర్ జి.వి రమణను ఈ పురస్కారానికి ఎంపిక చేసి అందించారు. కాగా దసరా పురస్కారం అందుకున్న ప్రొఫెసర్ ను ప్రముఖ కాలమిస్ట్, సామాజికవేత్త, ఎన్.ఆర్.ఐ. ఫౌండేషన్ ఛైర్ పర్సన్ నల్లాని రాజేశ్వరి ప్రత్యేకంగా అభినందించారు. ఉన్నతవిద్య, సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవారంగాల్లో ప్రొ. రమణ స్ఫూర్తిదాయకమైన సేవలందిస్తున్నారని నల్లాని ప్రశంసించారు.

# సీ.సీ రోడ్ల భూమి పూజ కార్యక్రమానికి విచ్చేసిన బండారు శ్రావణి



**అనంతపురము, అక్టోబర్ 8 :** పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా నార్పల మండల కేంద్రంలో సీ.సీ రోడ్ల భూమి పూజ కార్యక్రమానికి విచ్చేసిన బండారు శ్రావణి గారికి బొందలవాడ శివకృష్ణచౌదరి గారి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున స్వాగత ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వాగతం పలకడం జరిగింది. ఎమ్మెల్యే రాగానే బాణాసంచా పేలుస్తూ, పూల మాలలు, పుష్పగుచ్చాలు అందజేస్తూ శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ నాయకులు మెల్లంపూటి చంద్రమౌళి, జనసేనపార్టీ నాయకులు కొండిశెట్టి ప్రవీణ్ కుమార్, బలిజ సంఘం అధ్యక్షులు ఇండ్ల రంగనాథ్, రంగాపురం సర్పంచ్ కుళ్లాయప్ప, తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు నరసాపురం రాధాకృష్ణ, మందల సతీష్ నాయుడు, గూగూడు ముత్తవల్లి ముల్లా బుడెన్ ఖాన్, రాజనాల, ఇండ్ల రాము, చామలూరు శ్రీనివాసులు, బొందలవాడ వెంకటనారాయణ, చిన్నా, లోకేష్, గిరీష్, రేవంత్, రమేష్, దిలీప్, పెద్దన్న, సూరి, రవి, నార్పల 1 ఎంపీటీసీ అభ్యర్థి గుమ్మడిసాని శిల్ప, నాగేశ్వరి, అనంతలక్ష్మి, లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.




# బతుకమ్మ పూల కోసం చెరువులో దిగి వ్యక్తి మృతి



**అశ్వాపురం అక్టోబర్ 9 జనస్వరం :** అశ్వాపురం మండలం జగ్గారంలో బుధవారం విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన నున్న ఐలయ్య వయసు 38 సంవత్సరాలు, బతుకమ్మ పండుగ పూల కోసం గ్రామ పరిధిలో ఉన్న ఊర చెరువులో దిగడం వలన ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ఈ ఘటనతో మృత్యుంజయ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. నున్న ఐలయ్య భార్య పేరు కళ్యాణి, వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు: ఐదు సంవత్సరాల బాబు మరియు పదేళ్ల పాప. ఐలయ్య మణుగూరు సురక్ష బస్టాండ్లో హమాలి కార్మికుడిగా పనిచేస్తున్నట్లు స్థానికులు తెలిపారు. ఆయన మృతి కుటుంబంలో తీవ్ర దు:ఖాన్ని కలిగించింది.

# శ్రీ సరస్వతి దేవి అలంకారంలో దుర్గమ్మ దర్శనం



**వర రామచంద్రాపురం అక్టోబర్ 9 జనస్వరం :** మండలంలో దసరా పండుగను పురస్కరించుకొని దుర్గాదేవి మండపాలు దగ్గర శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవోపేతంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఏడోరోజు దుర్గాదేవి శ్రీసరస్వతీ దేవి అలంకారంలో దర్శనం ఇవ్వడంతో విద్యార్థినీ విద్యార్థులతో ప్రత్యేక పూజలు జరిపారు. చిన్నారులతోపాటు తల్లిదండ్రులు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు జరిపించారు. దీనికితోడు మూలా నక్షత్రం అమ్మవారి జన్మనక్షత్రం కావడంతో సరస్వతీ దేవి అలంకారంలో ఉన్న దర్గాదేవిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో పోటెత్తారు. నవరాత్రులు పురస్కరించుకొని సాయంత్రం వేళ బతుకమ్మ ఆట పాటలతో చిన్నలు పెద్దలు సందడి చేయడం విశేషం.

# తహాసీల్దార్ కలిసిన జనసేన పార్టీ నాయకులు



**పాయకరావుపేట / నక్కపల్లి, అక్టోబర్ 9, జనస్వరం ;** నూతనంగా బాధ్యతలు చేపట్టిన నక్కపల్లి మండల తహసీల్దార్ ఆర్. నరసింహమూర్తిని మండల జనసేన పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలసి ఘనంగా సత్కరించారు. ముందుగా మండలానికి పలు విషయాలు ఆయనతో చర్చించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు వెలగా సుధాకర్, మండల ఉపాధ్యక్షులు నల్లల రత్నాజీ తో పాటు మండల జనసేన పార్టీ కార్యదర్శులు , సహాయ కార్యదర్శులు దేవవరపు ఉమా మహశ్వరరావు, బొద్దపు తాతాజి, సఖిరెడ్డి గణపతి, పి జగన్నాధం నాయకులు గింజాల రమణ తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి రూపంలో దర్శనమిచ్చిన కన్యకా పరమేశ్వరి అమ్మవారు



**తనకల్లు, అక్టోబర్ 9 (జనస్వరం) :** తనకల్లులో దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు కన్యకా పరమేశ్వరి అమ్మవారు సరస్వతి రూపంలో దర్శనమిచ్చారు. ఆలయ పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పబ్లిక్ రామాంజనేయులు శెట్టి, సభ్యులు, భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం పొందారు.

# సమస్యలపై పాడేరు సబ్ కలెక్టర్ ను కలిసిన కూటమి నాయకులు

**సీలేరు, సెప్టెంబర్ 9 (జనస్వరం) :** అల్లూరి జిల్లా జీకే వీధి మండలం సీలేరు గ్రామానికి వచ్చిన సబ్ కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ, సీలేరు ప్రాంతంలో నెలకొన్న ప్రధాన సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా, ఈ ప్రాంతంలో చిన్నపిల్లల డాక్టర్ లేక గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉందని పేర్కొన్నారు. రోడ్లు బాగోలేక, కొన్ని సందర్భాల్లో వైద్యం సకాలంలో అందక, చిన్నపిల్లలు మృత్యువాత పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సీలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చిల్డ్రెన్ స్పెషలిస్ట్ డాక్టర్‌ను, పిల్లల వార్డును ఏర్పాటు చేయాలని, అలాగే సప్పర్ల దారకొండ మరియు సీలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఈసీజీ, ఎక్స్‌రే, స్కానింగ్ సెంటర్‌లు ఏర్పాటు చేయాలని కూటమి నాయకులు సబ్ కలెక్టర్ గారిని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి సభ్యులు చే. రాము, జే. బాలు, వి. రాము, కె. ముంద్రు, వి. గోవిందు పాల్గొన్నారు.



# సదరం దరఖాస్తు కొరకు సదరం స్లాట్ బుకింగ్ ఓపెన్



**తనకల్లు, అక్టోబర్ 9 (జనస్వరం):** దివ్యాంగులు గ్రామ వార్డు సచివాలయాల్లో సదరం సర్టిఫికెట్లు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆర్థోపెడిక్, కంటి, మరియు ఇ.ఎన్.టి. (ఇయర్, నోస్, త్రోట్) డాక్టర్లు పరీక్షలు నిర్వహించి, వారి వికలాంగత శాతాన్ని బట్టి ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేస్తారు. దివ్యాంగుల ఆధార్ కార్డు, అలాగే ఆధార్ కార్డుకు లింక్ అయిన మొబైల్ నెంబర్ తప్పనిసరిగా ఉండాలి. రేషన్ కార్డు మరియు పుట్టుమచ్చలు పరిశీలించి, సదరం సర్టిఫికెట్‌లను మంజూరు చేస్తారు.